ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.06.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జి 7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివిధ దేశాల నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతున్నారు.
2. ఎయిర్ ఇండియా విమానా సంస్థ పనితీరును సమీక్షించేందుకు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ ఆధ్వర్యంలో నిన్న ఒక ఉన్నత స్థాయి సమావేశం న్యూఢిల్లీలో జరిగింది.
3. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. హాకి ఇండియా మాస్టర్స్ పురుషుల మహిళల టోర్నమెంట్ ఈ రోజు చెన్నైలో ప్రారంభమవుతుంది.

----------------------

**PM**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ G7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటున్న సందర్భంగా వివిధ దేశాల నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తున్నారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ మోదీ.. భారత్, కెనడా ద్వైపాక్షిక సంబంధాలు ఎంతో ముఖ్యమైనవని రెండు దేశాలు ప్రజాస్వామ్యాన్ని, మానవాళిని పటిష్ట పరిచేందుకు పని చేయాలని చెప్పారు. కెనడాలో కననాస్కిస్‌లో  జరుగుతనన్న జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మాట్లాడుతూ మోదీ అనేక కెనడా సంస్థలు మన దేశంలో పెట్టుబడులు పెట్టాయని, భారత్ కంపెనీలు కెనడాలో పెట్టుబడులు పెడుతున్నాయని

చెప్పారు.  భారత్, కెనడా సంబంధాలను మరింతగా ముందుకు తీసుకుపోయేందుకు తాను ఉత్సుకతతో ఉన్నానని కుడా మోదీ తెలియజేశారు.

## S/B PM MODI

ఈ సందర్భంగా మాట్లాడుతూ కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ భారత్ జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రతిసారి పాల్గొనడం భారత్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అంతర్జాతీయంగా ఉన్న ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అన్నారు.

## S/B CANADA PM

జర్మనీ, ఫ్రాన్స్, మెక్సికో, సౌత్ కొరియా దేశాల అధిపతులతో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. నరేంద్ర మోదీకి  జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ కు మధ్య జరిగిన సమావేశంలో అనేక కీలక రంగాలలో భారత్-జర్మనీ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకాకం గురించి చర్చించారు.  వాణిజ్యం, పెట్టుబడి, రక్షణ,  భద్రత, సుస్థిరమైన పర్యావరణ అనుకూలమైన అభివృద్ధి భాగస్వామ్యం, హరిత ఇంధనం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత,  విద్య మొదలైనవి ఈ కీలక రంగాల్లో ఉన్నాయి.

**NSD**

----------------------

## PM –G7 SUMMIT

**కెనడాలోని** కననాస్కిస్‌లో  జరుగుతున్న జీ7 ఔట్ రీచ్  శిఖరాగ్ర సదస్సు**కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఇంధన భద్రతా భవిష్యత్, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయలు, పెట్టుబడి మొదలైన రంగాల్లో జీ7 వేదికగా ఆయన చర్చల్లో పాల్గొన్నారు. మారుతున్న ప్రపంచంలో అందుబాటు పెంచడం అందరికి అందుబాటులోకి తీసుకురావడం అనే అంశాలపై పైన చర్చలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడం వరసగా ఇది 6వ సారి.  అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కూడా కీలకమైన అంశాలపైన మోదీ చర్చలు జరుపుతున్నారు.**

**NSD**

**-----------------------**

## PM- CROATIA VISIT

**తన పర్యటనలో మూడవ దేశంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు** క్రయేషియా **చెరుకుంటున్నారు.** క్రయేషియా **ప్రధానమంత్రి Andrej Plenković ద్వైపాక్షిక చర్చలు జరిపి ఆయన అధ్యక్షుడు Zoran Milanović** తో సమావేశమవుతారు. ఆకాశవాణి వార్తా విభ గంతో మాట్లాడూతూ క్రయేషియాలో భారత రాయబారి అరుణ్ గోయల్ క్రోయేషియాకు నరేంద్ర మోదీ పర్యటన ద్వారా యురోపియన్ యూనియన్ లో ఉన్న భాగస్వామ్య దేశాలతో భారత్ సంబంధాలను మరింత పటిష్ట పరిచేందుకు మన దేశం మరింత కట్టుబడి ఉందన్న విషయాన్ని తెలియజేస్తుందని చెప్పారు.

--------------- **బైట్ అరుణ్ గోయల్** ------------

**NSD**

**-----------------------**

## MORN. DGCA-MEETING

ఎరియిండియా, ఎరియిండియా ఎక్స్ ప్రెస్ విమానయాన సంస్థల పనితీరును సమీక్షించేందుకు పౌరవిమానయాన డైరక్టరేట్ జనరల్ ఆధ్వర్యంలో నిన్న న్యూఢిల్లీలో ఒక ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఇటీవల ఎయిరిండియా సంస్థకు సంబంధించిన విమానాల్లో మెయింటనెన్స్ సంబంధిత సమస్యలు తలెత్తడం పట్ల డెరెక్టరెట్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇంజినీరింగ్ ఆపరేషన్స్, గ్రౌండ్ హ్యాడ్లింగ్ విబాగాల మధ్య సమన్వయాన్ని మరింతగా పెంచాలని విమాన సేవల్లో జాప్యం లేకుండా విడి భాగాల అందుబాటు తగు స్థాయిలో ఉండేలాగా చూడాలని, అన్ని నిబంధనలకు కట్టుబడి ఇటువంటి సమస్యలు పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విమానయాన డైరక్టరేట్ జనరల్ ఈ సందర్బంగా ఎయిరిండియాను ఆదేశించింది. ఎరియిండియాకు సంబంధించి

ముఖ్యంగా బోయింగ్ 787 విమానాలకు సంబంధించి ఇటీవల తలెత్తిన సమస్యల గురించి కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. ఇటీవల ఎరియిండియా బోయింగ్ 787 విమానాలపై నిర్వహించిన సర్వేలో భద్రతకు సంబంధించి ఎటువంటి ప్రధాన సమస్యలు తలెత్తలేదని పౌరవిమానయాన డైరక్టరేట్ జనరల్ స్పష్టం చేసింది.

**NSD**

----------------------

**VAISHNAW – MANESAR**:

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మనదేశంలోనే అతిపెద్ద గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టర్మినల్ను హర్యానాలోని మానేసర్ లో ప్రారంభించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ఆయన 45 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ టర్మినల్ ద్వారా నాలుగు లక్షల 50 వేల వాహనాలను ఉపయోగించవచ్చునని చెప్పారు. 108 మల్టీ మోడల్ కార్గో టర్మినల్స్ ప్రస్తుతం సిద్ధంగా ఉన్నాయని, త్వరలో పనిచేయడం ప్రారంభిస్తాయని, దీనివల్ల మల్టీ మోడల్ నంట్ వర్క్ కి సంబంధించిన దార్శనికత సాకారం అవుతుందని అశ్విని వైష్ణవి చెప్పారు.

**సౌండ్ బైట్ ... వైష్ణవ్**

**NSD**

----------------------

**ARMY CHIEF CHINTAN**:

సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేదికి సైనిక దళాల మాజీ ప్రధాన అధికారులకు మధ్య రెండు రోజుల చర్చ కార్యక్రమం ఛీఫ్స్ చింతన్ ఈరోజు న్యూఢిల్లీలో కొనసాగుతోంది. మాజీ సైనిక్ అదిపతుల వ్యవస్థాగతమైన జ్ఞానాన్ని అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు వేదికగా ఈ సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనరల్ ద్వివేది... ప్రస్తుతం భారత సైన్యం భవిష్య దిశలో పరివర్తన

చేపడుతుండగా మాజీ అధిపతులతో సంప్రదింపులు జరపడం కీలకమని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా సమగ్ర ఆపరేషనల్ బ్రీఫింగ్ తో పాటు భారత నౌకాదళం, వైమానిక దళంతో సమన్వయంతో చేపట్టిన చర్యలను సైనిక దళాల ప్రధానాధికారి వారికి వివరించారు. ఆధునికీకరణకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టే చర్యల గురించి వారికి వివరించి, భారత సైన్యం సామర్ధ్యాలను పెంచేందుకు అవసరమైన సూచనలు చేయవలసిందిగా మాజీ అధిపతులను కోరారు.

**NSD**

----------------------

**IMD-WEATHER**

దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మేఘాలయ, పశ్చిమ బెంగాల్ లో గంగానది పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఒడిశాలో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. బీహార్, ఛత్తీస్‌గఢ్, కోస్తాకర్ణాటక, గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాలలో కూడా రానున్న 2-3 రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఇదిలా ఉండగా  ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో నిన్న సాయంత్రం వర్షం కురిసింది. దీంతో వేసవి వేడి నుంచి ఢిల్లీ వాసులకు కొంత ఊరట లభించింది.

**NSD**

----------------------

**MORN.ASSAM RAINFALL**

అసోంలో ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గౌహతితో సహా రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని, ఉరుములతో కూడిన జల్లులు పడతాయని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని కూడా హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

**NSD**

----------------------

**HOCKEY-MASTERS CUP**

హాకీ ఇండియా మాస్టర్స్ కప్ పోటీలు ఈ రోజు చెన్నైలో ప్రారంభమవుతాయి. పురుషుల, మహిళలకు పది రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలకు తమిళనాడు హాకీ యూనిట్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నమెంట్‌లో 40 ఏళ్లు పైబడిన పురుషులు, 35 ఏళ్లు పైబడిన మహిళలు పాల్గొంటారు. 12 పురుషుల జట్లు, 8 మహిళా జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. గ్రూప్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ దశ, ఫైనల్స్ జరుగుతాయి. మహిళల ప్రారంభ మ్యాచ్‌ల్లో మహారాష్ట్రతో హిమాచల్ ప్రదేశ్, తర్వాత కర్ణాటక తో కేరళ జట్టు తలపడతాయి.

**NSD**

----------------------

Prime Minister Narendra Modi today said India and Canada bilateral relations are very important and both nations have to work together to strengthen democracy as well as humanity. In his remarks during bilateral meeting with Canadian Prime Minister Mark Carney on the sidelines of the G7 Summit in Kananaskis, Mr Modi said many Canadian companies have investments in India and vice versa. He said he looks forward to taking India Canada relations forward.

**(S/B PM MODI )**

In his remarks, Mr. Carney said that India's regular participation in G7 Summit is testament to the importance of India and Prime Minister Modi.

**(S/B CANADA PM )**

Prime Minister Modi also held a series of bilateral meetings with leaders of Germany, France, Mexico, and South Korea among others. Prime Minister Modi and German Chancellor Friedrich Merz discussed ways to strengthen India-Germany bilateral cooperation in key areas. These areas include trade and investment, defence and security, green sustainable development partnership, green energy, technology, innovation, education and mobility.

**<><><>**

Prime Minister Narendra Modi is attending the G-7 Outreach Summit which is underway at Kananaskis in Canada. He is participating in G-7 discussions

on the future of energy security, technology, infrastructure and investment, to ensure access and affordability in a changing world. This is the Prime Minister’s sixth consecutive participation in the G-7 Summit. Mr. Modi will exchange views with leaders of G-7 countries, other invited outreach countries and Heads of International Organisations on crucial global issues.

**<><><>**

On the third leg of his visit, Prime Minister Modi will reach Croatia today. Prime Minister Modi will hold bilateral discussions with Croatia Prime Minister Andrej Plenković and meet President Zoran Milanović. Talking exclussively to Akashvani news Zagreb, Indian Ambassador to Croatia Arun Goel said, Mr. Modi's visit to Croatia will also underscore India's commitment to further strengthening its engagement with partners in the European Union.

**[S/B- ARUN GOEL - IMPACT 0F PM'S TO CROATIA - ]**

**<><><>**

**MK** **MP-I**

**18.06.2025**

**MORN. DGCA-MEETING**

The Directorate General of Civil Aviation reviewed operations of Air India and Air India Express in a high-level meeting held in New Delhi yesterday. The Directorate raised concerns regarding recent maintenance-related issues reported by Air India. The airline was advised to strengthen internal coordination across engineering, operations, ground handling units and ensure availability of adequate spares to mitigate passenger delays resulting from such issues and strictly adhere to regulations.

The regulator also reviewed recent operational data for Air India’s wide-body operations, with specific attention to the Boeing 787 fleet. In a statement, the DGCA said that the recent surveillance conducted on Air India’s Boeing 787 fleet did not reveal any major safety concerns.

**MK** **MP-I**

**18.06.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall at isolated places over Meghalaya, Gangetic West Bengal, Jharkhand, and Odisha today. Parts of Bihar, Chhattisgarh, Coastal Karnataka, Gujarat, Konkan and Goa, Madhya Maharashtra, and north-eastern states are also likely to witness heavy rainfall during the next 2-3 days. IMD further predicted thundersquall in parts of Madhya Pradesh today.

Meanwhile, rain lashed in Delhi-NCR last evening, bringing much-needed respite from the scorching summer heat. The National Capital and adjoining NCR region are expected to experience light to moderate rainfall till Saturday. The MeT Department has issued a yellow alert for moderate rainfall and thunderstorms across the region for the next five days.

**PRIYA/0637HRS**

**MK MP-I 18.06.2025**

**MORN.ASSAM RAINFALL**

The Ministry of Home Affairs has issued a Red Alert for Assam for today and tomorrow as the India Meteorological Department predicted extreme very heavy rainfall with thunderstorms across the State including in Guwahati. The Ministry has asked the State Government to ensure the safety of the people.

Despite the rainfall, hot and humid conditions are expected to continue, with temperatures reaching 37 to 38 degree Celsius but feels like 46 degree Celsius.

Meanwhile, 10 villages of Biswanath and Lakhimpur districts are still reeling under flood.**<><><>**

**cb/AMINUL/GUWAHATI/0520HRS.**

**MK MP-II 18.06.2025**

**HOCKEY-MASTERS CUP**

The Hockey India Masters Cup for men and women kicks off today in Chennai. This 10-day tournament, hosted by the Tamil Nadu Hockey Unit, features men over 40 age group and women over 35. Twelve men's teams and eight women's teams are taking part in the event. There will be group matches followed by the knockout stage and the finals.

In the women's opening matches, Himachal Pradesh will play

Maharashtra, followed by Karnataka vs Kerala at the Mayor Radhakrishnan Hockey Stadium.

In the men's opening game, Punjab will face Puducherry at the same vanue. The match will begin at 1:30 PM.

This is the first edition of the tournament, providing a special platform for veteran hockey players in India.

**MAYUR/NET/CB/0548HRS**

**ARMY CHIEF CHINTAN**:

Chiefs' Chintan, a structured two-day interaction between the Chief of the Army Staff, General Upendra Dwivedi, and former Chiefs of the Army Staff, commenced in New Delhi today. The conclave aims to provide a platform to leverage the institutional knowledge and experience of the former Chiefs. On the occasion, General Dwivedi underlined the importance of former Chiefs continued engagement in shaping the ongoing transformation and future direction of the Indian Army. A key highlight of the event was a comprehensive operational briefing on Operation SINDOOR, including the synergised conduct of operations with the Indian Air Force and Navy. The operation's execution, strategic impact and jointmanship model were presented in detail to provide contextual understanding and invite insights from the former Chiefs. They were also updated on the induction of niche technologies and modernisation initiatives aimed at enhancing operational capabilities. They shared insights and recommendations contributing to the Indian Army's ongoing efforts towards capability enhancement and organisational reform.

**VAISHNAW – MANESAR**:

Railways Minister, Ashwini Vaishnaw today inaugurated India's largest Gatishakti Multi Modal Cargo Terminal in Manesar, Haryana. During the occasion, Mr Vaishnaw highlighted that the Cargo Terminal, sprawling across 45 acres, has the capacity to carry 4 lakh 50 thousand vehicles. He noted that 108 Multimodal Cargo terminals are now ready and will soon be in service, realising the government's vision of a multimodal network. He

said the government was able to achieve this in a short period of time because of the reforms brought in 2021 to simplify the process. [SB - Ashwini Vaishnaw] The Minister also highlighted the various measures taken by the government in upgrading the Railways, improving cleanliness and hygiene, and making it more accessible. He pointed out that the last year was crucial for Indian Railways as it had the second largest cargo capacity and passenger carrying capability in the world, as 720 crore passengers travelled in 2024 while over one thousand 600 million tons cargo was carried. Mr Vaishnaw was joined by Haryana Chief Minister Nayab Singh Saini during the event.’